www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 03 సంచిక : 10 , పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com సోమవారం 07 - 04 - 2025

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla, Karimnagar,

రమణీయం.. రాములోరి కల్యాణం

సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో
భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్

2లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు.

తమిళనాడుకు నిధులపై
స్టాలిన్‌కు మోదీ కౌంటర్

నిధుల కేటాయింపుపై స్పష్టీకరణ

గతంతో పోలిస్తే తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇస్తున్నామని వెల్లడి

బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు.

"కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు"

2

తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని మోదీ స్పష్టం చేశారు. "కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు" అంటూ స్టాలిన్ సహా ఇతర పార్టీల నేతలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

మన్యం జిల్లాలో డిప్యూటీ సీఎం
పవన్ పర్యటన

అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రహదారులను అభివృద్ధి

2లో

- ★ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం 'అడవి తల్లి బాట' పేరుతో పవన్ పర్యటన
- ★ ఈనెల 7 నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పాటు జరగనున్న పర్యటన
- ★ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

అమరావతి : గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సరికొత్త కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. 'అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో

రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు
తెలిపిన చంద్రబాబు, పవన్

- శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని వెల్లడి
- రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాని పవన్ తెలిపారు.
- శ్రీ రాముడు పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని మంత్రి నారా లోకేశ్ స్పష్టం

వివరాలు 2లో..

అమరావతి : ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీయుడుగా ఉండాలని తన పాలన ద్వారా తెలియజేసిన సుగుణాభిరాముని చరిత్రను ఈ సందర్భంగా మననం చేసుకుందామని పిలుపునిచ్చారు.

అమరావతి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనలో కదలిక

2

స్టార్టప్ ఏరియాగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం

ఇటీవలే రాజధానిలో పర్యటించిన సింగపూర్ ప్రతినిధులు

అమరావతి : రాజధాని అమరావతి స్టార్టప్ ఏరియాగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణంపై మళ్లీ కార్యాచరణ ప్రారంభమైంది. ఇటీవలే సింగపూర్ ప్రతినిధులు రాజధానిలో పర్యటించడంతో సీబీడీపై మళ్లీ కదలిక వచ్చినట్టు సమాచారం.

వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర

2

వక్ఫ్ (సవరణ) బిల్లు-2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం- ఇకపై చట్టంగా వక్ఫ్ బిల్లు

ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

ఢిల్లి: వక్ఫ్ సవరణ బిల్లు-2025కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ముసల్మాన్ వక్ఫ్ రద్దు బిల్లు- 2025కు కూడా ముర్ము ఆమోదాన్ని తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేంద్రం శనివారం రాత్రి ఓ ప్రకటనను విడుదల చేసింది.

నీటి పంచాయతీ..
అధికారులతో ఉత్తమ్ కీలక భేటీ

2

- తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం నడుస్తోంది.
- ఆ క్రమంలో మరికొద్ది రోజుల్లో ఈ అంశం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.
- ఈ నేపథ్యంలో ఈ విషయంపై భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు.

కంచె గచ్చిబౌలి భూములపై
కేటీఆర్ సంచలన లేఖ..

పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ

- పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.
- విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు.
- భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు.



వివరాలు 2లో..

హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని ఆయన చెప్పారు.

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అపూర్వ పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ అన్నారు. విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు. కంచె గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. యూనివర్శిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ ప్రభుత్వం కుట్రలు చేస్తోందంటూ

మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు



2

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- కేంద్రమంత్రికి కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుమతి లేకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, పవన్

మొదటి పేజి తరువాయి

వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించాలని కోరుకుంటున్నారు. ఆ సీతారాముల దయతో ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్: రాష్ట్ర ప్రజలందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సకల ప్రాణికోటికి హితవు కలిగించే సాధుమూర్తి శ్రీరాముడు అని కొనియాడారు. ఒక నాయకుడు ఎంత నిబద్ధతతో పాటించాలో రాముడి నుంచి గ్రహించాలని సూచించారు. కలియుగంలోనూ రామ నామం వాడవాడలా మార్మోగుతోందని దుష్ట పాలనకు ప్రజలు ధర్మబద్ధంగా చరమగీతం పాడారని తెలిపారు. రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాని పవన్ తెలిపారు. రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంత్రి నారా లోకేశ్: ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శమైన శ్రీ రాముడు పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ధర్మమార్గంలో నడిచినవారికి శ్రీరాముడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాడని అన్నారు. శ్రీరామ నవమి అందరికీ సుఖ సంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ కుటుంబంపై ఉండాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

మన్యం జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

రహదారులను అభివృద్ధి చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 7 నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పాటు పర్యటించనున్నారు. ఈ నెల 7వ తేదీ ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామానికి చేరుకుంటారు. పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించడంతోపాటు అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం: ఏప్రిల్ 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్ట చేరుకుని అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకుంటారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

తమిళనాడుకు నిధులపై స్టాలిన్‌కు మోదీ కౌంటర్

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, తమిళనాడును విస్మరిస్తోందని స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచామని మోదీ వివరించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కేంద్రం తమకు నిధులు ఇవ్వడం లేదని స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను మోదీ ఖండించారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో తమిళనాడు పాత్ర చాలా గొప్పదని అన్నారు. తమిళనాడు ఎంత బలంగా ఉంటే భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. తమిళనాడు అభివృద్ధికి నిధుల కేటాయింపుపై స్పష్టతనిచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ పేర్కొన్నారు. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం ఇక్కడ 77 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోందని, ఇందులో రామేశ్వరంలోని రైల్వే స్టేషన్ కూడా ఉందని ఆయన తెలిపారు.

సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

నీటి పంచాయతీ.. అధికారులతో ఉత్తమ్ కీలక భేటీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 06: తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం రోజూ రోజుకు తీవ్రతరమవుతోంది. అలాంటి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై.. ఆ యా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్య నాథన్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఈ ఇరు రాష్ట్రల మధ్య తరచూ చోటు చేసుకొంటున్నాయి. కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటి కంటే.. అధికంగా ఏపీ వాడేసుకొంటుందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది. ఈ అంశంపై పలుమార్లు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధ సందర్భాల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రల మధ్య నీటి వాటా కోసం.. కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాదనలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించనట్లు తెలుస్తోంది.

వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర

మొదటి పేజి తరువాయి

ఇటీవల వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 పార్లమెంటు ఆమోదం పొందింది. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. బుధవారం లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై 13 గంటలకు పైగా చర్చ జరిగిన తర్వాత సవరణల వారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలోనూ 12గంటల పాటు చర్చలు జరిగిన తర్వాత బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. వక్ఫ్ బిల్లు పేరును యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది. వక్ఫ్? బిల్లు పార్లమెంట్?లో ఆమోదం పొందిన తర్వాత ఇదోక చరిత్రాత్మక మలుపు అని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని "ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు" తెలిపింది. చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు అన్ని మత, సామాజిక సంస్థల సమన్వయంతో ప్రచారం కొనసాగుతుందని పేర్కొంది.

కంచె గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ..

మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయని అన్నారు. భూముల కోసం పోరాటం చేసిన విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రాశారు.

కేటీఆర్ లేఖ ఇదే..

విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని కేటీఆర్ అన్నారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని చెప్పారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులతోపాటు దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దళారి మాదిరిగా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అటెన్షన్ డైవర్షన్ కోసం బెదిరింపు ధోరణిలో ఎకో పార్క్ ఏర్పాటు, ఫోర్ట్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకుని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ చెప్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా హెచ్‌సీయూ నిలిచిందని వెల్లడించారు. విద్యార్థుల పోరాటం ఫలించి ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను సుప్రీంకోర్టు అడ్డుకుందని, అయితే కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని లేఖలో పేర్కొన్నారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలే ఉందని.. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్శిటీకి ప్రమాదం రాకుండా బీఆర్ఎస్ పార్టీ.. విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని భూములు వేలం వేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

మాజీమంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్..

కంచె గచ్చిబౌలి భూముల వాస్తవాలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు ముడిపెట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో ఏఐ యూనివర్శిటీ పెడతామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విషయంలో ముందుకు సాగుతారా? అంటూ ప్రశ్నించారు. హెచ్‌సీయూ మార్చుతామని ఇచ్చే లీకులు సైతం అనాలోచితంగా ఉన్నాయంటూ మండిపడ్డారు. ఈ విషయంలో కోర్టుకు వెళ్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే చివాట్లు తప్పవని హెచ్చరించారు. కంచ గచ్చిబౌలి భూముల కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే.. ప్రభుత్వ పెద్దలు ఆలోచన మార్చుకోవాల్సిందని హితవుపలికారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదని చెప్పుకొచ్చారు.

అమరావతి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనలో కదలిక

మొదటి పేజి తరువాయి

సంపద సృష్టి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దే లక్ష్యంతో గతంలో టీడీపీ ప్రభుత్వం సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదన తీసుకొచ్చింది. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా సీబీడీ పేరిట ఓ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సైతం రూపొందించింది. దీన్ని డెవలప్?మెంట్ చేసేందుకు సింగపూర్ కన్సార్షియం ముందుకొచ్చింది. 2018 జూన్‌లో అమరావతి డెవలప్?మెంట్ కార్పొరేషన్ - సింగపూర్ కన్సార్షియం మధ్య ఒప్పందం కుదిరింది. 1691 ఎకరాల్లో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దశలవారీగా ఫేజ్ జీరో పేరిట దీన్ని అభివృద్ధి చేయాలని భావించారు. దీంట్లో వివిధ అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలను ఏర్పాటు చేయించే అంశంపై సింగపూర్ కన్సార్షియం ఒప్పందం చేసుకుంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలిసి ఓ వాహక సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తద్వారా దేశ విదేశాలకు చెందిన సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేయించేందుకు, పెట్టుబడులను ఆకర్షించాలని ?రెండుసార్లు జరిగిన ఒప్పందాల్లో అంగీకారం కుదిరింది. రాజధాని ప్రాంతం అభివృద్ధి : దీనిపై సింగపూర్ ప్రతినిధులు అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు అత్యున్నత స్థాయిలో జాయింట్ ఇంప్లిమెంటేషన్ వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని సమీక్షించారు. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం ఫేజ్ జీరోతో ఆరంభమైతే ఆర్థిక, వాణిజ్య లావాదేవీలు పెద్దఎత్తున జరిగితే రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు భూమి విలువ బాగా పెరుగుతుందని అంచనాలు వేశారు. స్టార్టప్ ప్రాంతంగా కృష్ణానదీ తీర ప్రాంతంలోని 1691 ఎకరాలను సీఆర్డీఏ సింగపూర్ కన్సార్షియంకు అప్పగించింది. ఫేజ్ జీరో కింద 684 హెక్టార్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబడులు ఆకర్షించాలన్నది లక్ష్యం. ఇందుకోసం సింగపూర్ కన్సార్షియం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా ఓ ఇన్వెస్ట్?మెంట్ బోర్డును సింగపూర్ - అమరావతి ఇన్వెస్ట్?మెంట్ హెూల్డింగ్స్ పేరిట ఏర్పాటు చేశాయి. అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ పేరుతో ఓ జాయింట్ వెంచర్ సంస్థ ఏర్పాటు చేశారు. సింగపూర్ కన్సార్షియం- అమరావతి ఇన్వెస్ట్?మెంట్ హెూల్డింగ్ మధ్య స్టార్టప్ ఏరియాలో 58:42 శాతంగా భాగస్వామ్యం ఉండేలా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ రాయితీ ఒప్పందాన్ని కూడా చేసుకుంది. తొలిదశలో స్టార్టప్ ప్రాంతంలో 656 ఎకరాలు అభివృద్ధి చేయాలని భావించారు. ఇందుకు సంబంధించి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని సింగపూర్ కన్సార్షియంకు అభివృద్ధి ప్రాతిపదికన ఇచ్చేందుకు కూడా అంగీకారం కుదిరింది. ఇరవై చదరపు కిలోమీటర్ల సీడ్ డెవలప్‌మెంట్ ప్రాంతంలో దశలవారీగా అభివృద్ధి చేస్తామని సింగపూర్ కన్సార్షియం స్పష్టం చేసింది. 1691 ఎకరాల సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో పెట్టుబడులు ఆహ్వానించడంతో పాటు ఆర్థిక లావాదేవీల కేంద్రంగా మార్చేందుకు 20 ఏళ్ల సమయం పడుతుందని సింగపూర్ కన్సార్షియం అంచనా వేసింది. 2019లో అధికారం మారడంతో అమరావతిలో ఈ ప్రణాళికలన్ని మూలన పడ్డాయి. జగన్ అధికారంలోకి వస్తూనే ఈ అంకుర ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టును రద్దు చేశారు. 1691 ఎకరాల్లో స్టార్టప్ ఏరియా అభివృద్ధి కోసం అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సింగపూర్ కన్సార్షియం మూలధన పెట్టుబడిని కూడా వెనక్కి తీసుకునేలా చేశారు. స్విస్ ఛాలెంజ్ విధానంలో మాస్టర్ డెవలపర్‌గా సింగపూర్ కన్సార్షియం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనీయకుండా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ధ్వంసం చేసింది. అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్స్ వాహక సంస్థలో సింగపూర్ కన్సార్షియంకు 58 శాతం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 42 శాతం వాటా ఉంది. మూలధన వాటాగా సింగపూర్ కన్సార్షియం రూ.306 కోట్లు, ఏడీసీ రూ.222 కోట్లు పెట్టాల్సి ఉంది. అయితే రెండు సంస్థలూ రూ.78 కోట్లు, రూ.52 కోట్ల చొప్పున మాత్రమే మూలధన పెట్టుబడిగా ఉమ్మడి ఖాతాలో జమ చేశాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ ఒప్పందం రద్దు కావడంతో ఆయా సంస్థలు తమ మూలధన పెట్టుబడిని వెనక్కి తీసుకున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో ఈ స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు ధ్వంసమైనా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అమరావతిలో ప్రాజెక్టులన్నీ మళ్లీ ఊపందుకున్నాయి. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించేలా స్టార్టప్ ఏరియాను పునరుద్ధరించనున్నట్టు సమాచారం. సింగపూర్ కన్సార్షియంతో చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించే అవకాశాలున్నాయి.

మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు: మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజి తరువాయి

కేంద్రమంత్రనే విషయం మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారని, అమిత్ షా చెప్పులు మోసిన చరిత్ర బండి సంజయ్‌దంటూ మండిపడ్డారు. ఇవాళ (ఆదివారం) ఉదయం బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు, సన్న బియ్యం, హెచ్‌సీయూ భూములు, తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ఆరోపణలు గుప్పించారు. ఈ మేరకు కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా, చట్టబద్ధత కోసం వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చేలా ప్రధాని మోదీ ఒప్పించే దమ్ము బండి సంజయ్‌కు ఉందా?. ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్?. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్.. జాతీయ పార్టీ. ఏదైనా సమష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌తో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకుంది.

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే..

ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బీఆర్ఎస్‌తో చీకటి ఒప్పందం చేసుకున్నారు. బండి సంజయ్‌లో రోజురోజుకూ అభద్రతా భావం పెరిగిపోతోంది. మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరు. సొంత పార్టీ కార్యకర్తలే ఆయన వైఖరిపై గుర్రుగా ఉన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రాదని తెలిసి సంజయ్ ఆగమాగం అయిపోతున్నారు. గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రినని మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారు. బీజేపీలో ఉనికి కోసం ఆయన ఆరాట పడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కేంద్రమంత్రికి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం గడిచినా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని నియమించుకోలేని బీజేపీకి కాంగ్రెస్ హైకమాండ్ గురించి మాట్లాడే హక్కు లేదు.

రేవంత్ రెడ్డికి పూర్తి పట్టుంది..

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించారు కాబట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందనే విషయం అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారు. హెచ్‌సీయూ అంశం ఉన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. ప్రభుత్వం కమిటీ సైతం వేసింది. రాజకీయ అవసరాల కోసం ఆయన మాట్లాడడం సమంజసం కాదు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి వక్ఫ్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ సంస్థలను బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్‌గా నిలిచింది. సన్న బియ్యం కేంద్రం ఇస్తోందని బండి సంజయ్ ప్రచారం చేస్తున్నారు. అలా అయితే దేశం మ్మెత్తం ఇవ్వొచ్చు కదా?. సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశ చరిత్రలో నిలిచిపోయే కులగణన, బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యంను కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయని" చెప్పారు.

తుంగతుర్తిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి,ఏప్రిల్06.అక్షర టైమ్స్: తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో సంకినేని నివాసం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ... ఏప్రిల్ 6 1980లో బిజెపి ఆవిర్భవించిందని అంచలంచెలుగా ఎదుగుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా బిజెపి అవతరించిందని దేశమే ప్రథమ ప్రాధాన్యంగా స్థాపించిన పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పట్టా అధ్యక్షుడు గాజుల మహేందర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ ఉప్పుల లింగయ్య యాదవ్, అంబటి రమేష్, సైదులు, ఇరుగు సురేష్ , రఫీక్, సాయి కృష్ణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టిపిపిలో శ్రీరామనవమి వేడుకలు

మంచిర్యాల,ఏప్రిల్06.అక్షర టైమ్స్: జైపూర్ మండల్ సింగరేణి దర్మల్ పవర్ ప్లాంట్లో సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి వేడుకలకు విశిష్ట అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మరియు రాష్ట్ర కనీస వేతన సలహా సంఘం చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరయ్యారు.ముఖ్య అతిధులుగా ప్లాంట్ ఈడి సిహెచ్.చిరంజీవి దంపతులు మరియు జిఎం (ఈ%డ%ఎం) కే. శ్రీనివాసులు పాల్గొన్నారు.వేద పండితులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.ఈ ఈ కళ్యాణ మహోత్సవంలో ఈడి సిహెచ్.చిరంజీవి దంపతులు శ్రీరాముని తరపున మరియు ఏజీఎం సివిల్ కె.ఎస్.ఎన్ ప్రసాద్ దంపతులు శ్రీ సీతాదేవి తరపున పాల్గొనడం జరిగింది. రాష్ట్ర కనీస వేతన సలహా సంఘం చైర్మన్ జనక్ ప్రసాద్ దంపతులు కూడా ఈ పూజలలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్ దంపతులు కూడా పాల్గొన్నారు.అనంతరం భక్తులందరికీ స్వామి వారి ప్రసాదాలు మరియు పానకం వితరణ చేయడం జరిగింది.అలాగే సాయంత్రం స్వామివారి శోభాయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ (ఓ%డ%ఎం) జేఎన్ సింగ్,ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎం ఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

కరీంనగర్,ఏప్రిల్06.అక్షర టైమ్స్: 39 వ డివిజన్ లో పార్టీ పతాకాన్ని ఎగురవేసిన బోయినపల్లి ప్రవీణ్ రావు దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే నని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రోజున కరీంనగర్ లోని 39 వ డివిజన్ లో ఆయన పార్టి పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. చిట్ట చివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకతృత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. కార్యకర్త లకు, పార్టీ శ్రేయోభిలాషు లందరికీ అయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ కోదండ రామాలయంలో

ఘనంగా సీతారాముల వారి కళ్యాణం

చింతకాని,ఏప్రిల్06.అక్షర టైమ్స్: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో శ్రీ గజిగిరి నరసింహస్వామి మరియు శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఘనంగా సీతా శ్రీరాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణంఅనంతరంభారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .అంతకుముందు ఎదుర్కోల కార్యక్రమాన్ని కనులు విందుగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో రాయపూడి వెంకట రామారావు దంపతులు, దేవాలయ చైర్మన్ నారగాని శ్రీను, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, తోటకూర వెంకట నరసయ్య ,ముత్తినేని వెంకటేశ్వరరావు, కొండ గోపి , వెచ్చ మంగపతి రావు ,ఆలస్యం రవి,చావా అరుణ్ కుమార్ ,మద్దినేని వెంకటేశ్వరరావు ,రౌతు అప్పారావు,పసుపులేటి శ్రీనివాసరావు ,బైరు వెంకటేశ్వర్లు ,ఎల్లంపల్లి సతీష్, అనగాని రామారావు ,కాసాని బాల కుమార్ గౌడ్, ఆలస్యం బసవయ్య , ఏటుకూరి రవి, సిలువేరు సైదులు, అంబటి రాజేంద్రప్రసాద్ ,ఎల్లంపల్లి అప్పారావు ,గురజాల జయ, ఆలస్యం శంకర్,తోటకూరుపుల్లారావు, ఇమ్మడిశెట్టి నారాయణరావు,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి ,రొయ్యల వెంకట నరసయ్య,నెల్లూరి రమేష్ ,అంబటి లచ్చయ్య, అంబటి రాజేష్,వంకాయలపాటి గోపాలరావు తన్నీరు నరసింహారావు, అనగాని శ్రీను, బైరు రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా ఘనంగా

శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

శోభయమానంగా దేవాలయాలు

అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించిన భక్తులు

బోనకల్,ఏప్రిల్06.అక్షర టైమ్స్: శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని స్టేషన్ – రావినూతల లోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆవునూరి సతీష్ – కల్పన, నున్నం సైదులు– సౌజన్య లు పీటల మీద కూర్చోగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పల్లపోతుల గోపి, గుర్రం పూర్ణయ్య,రంగా జనార్దన్, రాయపూడి శ్రీనివాసరావు,చెడె వెంకటేశ్వరరావు,గురవయ్య, బోలగాని కొండ,అంబటి రవి,గ్రామ. పెద్దలు చావా వెంకటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరావు, షేక్ వజీర్, బానోత్ కొండా,గుగులోత్ పంతు, తదితరులు పాల్గొన్నారు.

కంబాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన జనం

గోకవరం,ఏప్రిల్06.అక్షర టైమ్స్: రాజమహేంద్రవరం శ్రీరామ సమితి ఉత్సవ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద నుంచి ఆదివారం చేపట్టిన శ్రీరామ శోభయాత్ర భారీ బైక్ ర్యాలీకి గోకవరం నుంచి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యువకులు పెద్దలు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభమై వీర్లంక పల్లి, బావోజీ పేట, గుమ్మల దొడ్డి, మీదగా కోరుకొండ చేరుకుని అక్కడ నుంచి బూరుపూడి, మధురపూడి, గాడాల మీదగా రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గోకవరం, రాజానగరం బిజెపి మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఆళ్ల శివ నాగరాజు, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, పసల గణేష్, కరిబండి వెంకటేశ్వరరావు, పచ్చారి నరసింహమూర్తి, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘ

సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల,ఏప్రిల్06.అక్షర టైమ్స్: రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కింది వారిని ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులు బారాజు రమణ రెడ్డి,ఎంపీపీ ఎస్ అయ్యోరుపల్లి వేములవాడ మండలం,జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె సత్యం ఎంపీపీ ఎస్ జంగం రెడ్డిపల్లి ఇల్లంతకుంట మండలం,జిల్లా మహిళా అధ్యక్షులు రిజ్వానా బేగం ఎంపీపీ ఎస్ గజ సింగారం గంభీరావుపేట్ మండలం,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఆసాని ప్రశాంతి ఎంపీపీ ఎస్ వేములవాడ వేములవాడ మండలం,జిల్లా ఉపాధ్యక్షులుగా తిప్పారం సురేందర్ ఎంపీపీ ఎస్ సోమరం పేట ఇల్లంతకుంట మండలం గురుకుల శ్రీనివాస్ ఎంపీపీ ఎస్ రామారావు పల్లి చందుర్తి మండలంవేముల శ్రీకాంత్ ఎంపిపిఎస్ బూరుగుపల్లి బోయిన్పల్లి మండలం,జిల్లా కార్యదర్శులుగా సూరం మల్లారెడ్డి ఎంపీపీ ఎస్ చికోడు ముస్తాబాద్ మండలం,చల్ల అరవింద్ ఎంపీపీఎస్ బొట్టు మీదిపల్లి ఇల్లంతకుంట మండలం,జిల్లా కోశాధికారి దొంత శ్రీనివాస్ ఎంపీయుపిఎస్ ఓబులాపూర్ ఇల్లంతకుంట మండలం,జిల్లా కార్యవర్గ సభ్యులుగా టి.శ్యాం ఏపీపీఎస్ మల్కాపేట కొనరావుపేట మండలం,కె .రూప ఎం పి పి ఎస్ బండలింగంపల్లి ఎల్లారెడ్డిపేట మండలం ,ఎస్.రాజేష్ ఎం పి పి ఎస్ సారంపల్లి తంగళ్ళపల్లి మండలం,టి.మానసవీణ ఎంపీపీ ఎస్ ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట మండలం ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బారాజు రమణరెడ్డి మరియు గోనె సత్యం మాట్లాడుతూ.. నూతనంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైనందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రాథమిక పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి మరియు ఎస్జీటీ ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే అంశాల మీద, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలు అయినటువంటి పిఆర్సి, డిఏ లతో పాటుగా ఆత్మగౌరవానికి సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధన ధ్యేయంగా, సిపిఎస్ ను రద్దు చేయాలని పిఆర్సి లో ఎస్ ఏ లకు మరియు ఎస్జీటీలకు ఉన్న వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని ఎస్జీటీలను హైస్కూల్ కి డిప్యూటేషన్లు మరియు పదవ తరగతి పరీక్ష విధులకు వాడుకోకూడదని దానివల్ల ఒకరిద్దరున్న పాఠశాలల్లోపల విద్య కుంటుపడుతుందని ప్రత్యేక సహాయకుడిగా విధులు నిర్వహించే ఎస్జీటీలకు టిఎ డిఎలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గోకవరంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోకవరం,ఏప్రిల్06.అక్షర టైమ్స్: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గోకవరంలో ఘనంగా నిర్వహించారు గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు బిజెపి సీనియర్ నాయకులు ఏపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డ్ మెంబర్ బత్తుల వెంకన్న బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మట్ట మంగరాజుమాట్లాడుతూ 1980లో ఏప్రిల్ 6వ తారీకు న పార్టీ ఆవిర్భవించి అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే అతిపెద్ద పార్టీగా వరుసగా విజయాలు సాధిస్తూ దేశ చరిత్రలో అనేక సంచలనాత్మక దృఢ నిర్ణయాలు తీసుకుని దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ బిజెపి ఒక విలక్షణమైన పార్టీ అని ఈ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదగాలి అంటే నిబద్ధత, క్రమశిక్షణ, విధేయత, ముఖ్యమని పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే నాయకులకు పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని అందుకు ఉదాహరణ పార్టీ ఆవిర్భావము నుండి పార్టీలో నిబద్ధతగల నాయకుడిగా పని చేసిన సోము వీర్రాజు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా గతంలో ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసి పార్టీకి విస్తృతంగా సేవలు అందించిన ఫలితంగా తాజాగా మళ్లీ ఎమ్మెల్సీ పదవి ఆయనను వరించిందని అదేవిధంగా సుమారు నాలుగు దశాబ్దాలుగా పార్టీకి సేవలందించిన మట్ట మంగరాజును రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించిందని ఈ పార్టీలో వారసత్వ రాజకీయాలకు అనువంశిక పాలనకు తావు లేదని కష్టపడి పని చేసే వారికి నిబద్ధత కలిగిన వారికి క్రమశిక్షణ కలిగిన వారికి గుర్తింపు గౌరవం లభిస్తాయని చెప్పడానికి సోము వీర్రాజు ,మట్ట మంగరాజు లను పదవులు వరించడమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిజగ్గంపేట నియోజకవర్గం కో కన్వీనర్ కోన సురేష్, జగ్గంపేట నియోజకవర్గ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కాకి మణికంఠమండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన దొర, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ముక్క శ్రీను, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, ముమ్మిడివరపు రామకృష్ణ, కుసుమంచి నాగేశ్వరరావు, పిల్లా సత్యనారాయణ, పిల్ల గంగాధరం, కటకం బూరయ్య, మండిగ వెంకన్న దొర, ఏగి సాంబశివ, ఏగిదుర్గాదేవి, పసల గణేష్, లంక సత్తిబాబు, వలసాల చెన్నారావు, దేశాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు పంచాయతీ

బస్టాండ్ లో వడపప్పు, పానకం పంపిణి..

పొదలకూరు,ఏప్రిల్06.అక్షర టైమ్స్: పొదలకూరు పంచాయతీ బస్టాండ్ లో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మండల విశ్వహిందూ పరిషత్, సేవా భారతి ల ఆధ్వర్యంలో వడపప్పు, పానకం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామనవమి రోజున వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలందరికీ, మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వహిందూ పరిషత్, సేవాభారతి ప్రతినిధులు ధనుంజయ, చింత గింజల చిన సుబ్రహ్మణ్యం, దాసరి సురేంద్రబాబు, చొప్పా వెంకటేశ్వర్లు,పొదలకూరు మండల సమరత సేవా ఫౌండేషన్ అధ్యక్షులు లక్కాకుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు సాయి మందిరంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

పొదలకూరు,ఏప్రిల్06.అక్షర టైమ్స్: పొదలకూరు పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయాన్నే కాకడ హారతి, పతాకావిష్కరణ, పంచామృత అభిషేకాలు జరిపారు.అనంతరం నిర్వహించిన పతాక గ్రామోత్సవం వైభవంగా జరిగింది. సాయిబాబా మందిరం నుంచి మంగళవాయిద్యాల మధ్య బయలుదేరిన గ్రామోత్సవం, సంగం రోడ్డు కూడలి వరకు చేరుకొని, తిరిగి అక్కడ నుంచి సాయిమందిరానికి చేరుకుంది. అనంతరం సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. ఈ సందర్భంగా పొదలకూరుకు చెందిన అన్నం జ్యోతి సుబ్బారావు ఆలపించిన అన్నమయ్య కీర్తనలు అందరినీ అలరించాయి. అలాగే విష్ణు సహస్రనామ స్తోత్రాలు, గంధోత్సవం నిర్వహించారు. అర్చకులు శివ స్వామి, సాయి మందిర ప్రధానార్చకులు శ్రీనివాసరావు స్వామి, రూప్ నారాయణ స్వామి ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. షిరిడి సాయి సేవా సమితి సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ రాజగోపాల్, నాగిశెట్టి దామోదరరావు, ఉప కార్యదర్శి తరుగు ప్రభాకర్, కోశాధికారి పంగులూరు సుబ్బానాయుడు, సభ్యులు లక్కాకుల ఆనందరావు, కె కోటేశ్వరరావు, కదిరి పెంచల ప్రసాద్, చాగిలేటి శ్రీహరి పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

46 సంవత్సరంలో అడుగు పెట్టిన బిజెపి పార్టీ

బోనకల్,ఏప్రిల్06.అక్షర టైమ్స్: బోనకల్ మండలంలో గోవిందపురం గ్రామం లో భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈరోజు గోవిందాపురం ఎల్ గ్రామంలో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి మండల నాయకులు వజ్రాల మల్లాచారి జిల్లా నాయకులు మామిళ్ళ కోటేశ్వరరావు మండల నాయకులు కోసూరి వెంకటేశ్వర్లు ఒక గోవిందపురం గ్రామ సానుభూతిపరులు అందరు సమీక్షంలో ఈరోజు జెండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది.భారత్ మాతాకీ జైశ్రీరామ్ నినాదాలతో హెూరెత్తించారు.

మండల కేంద్రంలో స్వామివారి కళ్యాణం

స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటున్న నాయకులు

గ్రామగ్రామాన ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

బెజ్జంకి,ఏప్రిల్06.అక్షర టైమ్స్: జీవన సంపదలకు నిలయం, సకల జనుల సంరక్షణమైన శ్రీ సీతారాముల కళ్యాణం మండలంలోని గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంతో పాటు తొ టపల్లి, చీలాపూర్, దాచారం గ్రామాలతో పాటు పటు గ్రామాలలో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామి వారి తీర్మపసాదాలు అందించి వారి ఆశీస్సులు అందించారు. తోటపల్లి, చీలాపూర్ గ్రామం లో కళ్యాణ వేడుకను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్ళు, టెంట్ మరియు త్రాగు నీటి సౌకర్యం కల్పించారు. పండుగ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు, నాయకులు, కులపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రలో పాల్గొన్న హనుమాన్ భక్తమండలి

కోలాటం ఆడుతున్న చిన్నారులు

ఘనంగా శ్రీ సీతారాముల శోభాయాత్ర

బెజ్జంకి,ఏప్రిల్06.అక్షర టైమ్స్: మండల కేంద్రంలో శ్రీరామ నవమి సందర్భంగా హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను మండల కేంద్రంలో పురవీధుల గుండా స్వామి వారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా హనుమాన్ భక్త మండలి వారు భక్తుల సౌకర్యార్థం సీతారాముల శోభాయాత్రను ఘనంగా నిర్వహిస్తున్నట్లు భక్త మండలి సభ్యులు పేర్కొన్నారు. స్వామి వారి శోభాయాత్రలో చిన్నారులు కోలాటం తో ఆకర్షించారు. శోభాయాత్ర అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి సభ్యులు, గ్రామ ఎడ్లలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

బెజ్జంకి,ఏప్రిల్06 అక్షర టైమ్స్: మండలంలోని గుండారం, పెరుకబండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కో కన్వీనర్ సాన వేణు ముఖ్య అతిథిగా హాజయ్యారు. 316 బూత్ అధ్యక్షులు ఎలుకా శ్రీశైలం, 315 బూత్ అధ్యక్షులు పోతుల నర్సయ్య పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సాన వేణు మాట్లాడుతూ, జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంములో ప్రధాన కార్యదర్శిలు కొరుకొప్పుల యాదయ్య, కంది రాజు గ్రామ నాయకులు సాన భాగయ్య, బొప్పెనా కుంటయ్యా, వడ్లకొండ సురేష్, పరకాల శ్రీనివాస్, ఎలుక రాజు, గొడ్డాటి శ్రీనివాస్, మైల మహేందర్, రామచంద్రం, శ్రీనివాస్, అజయ్, అనిల్. రాజు తదితరులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కరీంనగర్,ఏప్రిల్06.అక్షర టైమ్స్: కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో.. నగరం మాజీ డిప్యూటీ చల్ల స్వరూపారాణి హరిశంకర్ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆల అర్చకులు బైరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగాయి. స్వామివారి కల్యాణోత్సవానికి డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. కన్యాదాత తరపున కల్వకుంట్ల సహజ ప్రమోదరావు దంపతులు పాల్గొన్నారు కన్యాదాత స్వీకర్తగా పాత మాలతి శేఖర్ దంపతులు పాల్గొన్నారు. కల్యాణోత్సవానికి కళ్యాణ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చలకు అర్చకులు బైరి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయినటువంటి శ్రీరామచంద్రమూర్తి స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి ఏ లాగే నిర్వహించినామని. ఆ స్వామివారు చూపిన మార్గం ద్వారా ధర్మంతో ప్రజలు నడుచుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ చల్ల సరూప రాణి హరిశంకర్ తోపాటు, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ గౌరవ అధ్యక్షులు మల్లికార్జున రాజేందర్, పెద్ద ఎత్తున భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

నేషన్ ఫస్ట్ నినాదంతో దేశసేవకు అంకితమైన అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి

కరీంనగర్,ఏప్రిల్06.అక్షర టైమ్స్: ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వగృహంపై పార్టీ జెండా ఎగరవేసిన బొంతల కళ్యాణ్ చంద్ర,నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల తన స్వగృహంపై బొంతల కళ్యాణ్ చంద్ర పార్టీ పతాకాన్ని ఎగరవేసి, పార్టీ ఫౌండర్స్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం , త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు . నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ , దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు. అలాంటి కార్యకర్తల బలంతోనే నేడు ప్రపంచంలోనే బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. దేశసేవ, ప్రజా సేవ కోసం పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వార్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన, పారదర్శక పాలన కొనసాగిస్తూ, అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని

జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్,ఏప్రిల్06.అక్షర టైమ్స్: బీజేపీ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందిముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారు.జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు.మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం,మంత్రివర్గ విస్తరణ సీఎం విచక్షణాధికారం కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటు,తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారు పాలనపై సీఎంకు పట్టులేకుండా పోయింది హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటన్నయ్హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి దేశ ద్రోహ పార్టీ మజ్లిస్ దేశభక్తి పార్టీ బీజేపీ,హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి.సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్,బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్ చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్ దేశ ప్రజలకు,కార్యకర్తలందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు,అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ.జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది.2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది.16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నం.వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటినం స్వర్ణ చతుర్భుజి పేరుతో జాతీయ రహదారులను విస్తరించిన ఘనత బీజేపీదే చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం.మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది అభివృద్ధి,సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదు అన్ని రాష్ట్రాలను సమాన ధ్రుక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే ,రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇచ్చేది మోదీ బియ్యమే కిలోకు రూ.37 లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మోదీదే సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10 లే రూ.10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా? ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు,కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది అట్లాంటప్పుడు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందుకు పెట్టకూడదు?బీజేపీ కార్యకర్తలారా గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించండి.వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతిపైసా కేంద్రమే చెల్లిస్తోంది గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలన్నారు.

ఆ పథకాల్లో పెట్టుబడితో రాబడి వరద.. పెట్టుబడికి బోలెడంత భరోసా..!

భారతదేశంలోని ప్రజలు ఏళ్లుగా పొదుపు పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతూ ఉంటారు. కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన స్థిర ఆదాయాన్ని ఇచ్చే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో గ్రామీలు పెట్టుబడి పెడుతూ ఉంటారు. ముఖ్యంగా భవిష్యత్ అవసరాలను దృష్టి పెట్టుకుని ఎక్కువ మంది పెట్టుబడికి ముందుకు వస్తూ ఉంటారు. ప్రభుత్వం కూడా పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ఆయా పెట్టుబడి పథకాలపై వివిధ రాయితీలను అందిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్-5 పెట్టుబడి పథకాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పబ్లిక్ ప్రొవిడెంట్ ఫండ్ దీర్ఘకాలిక పెట్టుబడిగా స్థిరమైన, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు పీపీఎఫ్ పథకంలోపెట్టుబడికి ముందుకు వస్తున్నారు. దాదాపు 7 నుంచి 8 శాతం వడ్డీ రేటుతో, పన్ను రహిత రాబడిని అందిస్తుంది. ముఖ్యంగా 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో అందుబాటులో ఉండడం వల్ల క్రమశిక్షణతో కూడిన పొదుపునకు మరోపేరుగా ఉంటుంది. ఐదు సంవత్సరాల తర్వాత చేసే పాక్షిక ఉపసంహరణలపై ఎలాంటి జరిమానాలు ఉండవు. అంతేకాకుండా పెట్టుబడులు సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలకు అర్హత ఉంటుంది. పబ్లిక్ ప్రొవిడెంట్ ఫండ్ దీర్ఘకాలిక పెట్టుబడిగా స్థిరమైన, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు పీపీఎఫ్ పథకంలోపెట్టుబడికి ముందుకు వస్తున్నారు. దాదాపు 7 నుంచి 8 శాతం వడ్డీ రేటుతో, పన్ను రహిత రాబడిని అందిస్తుంది. ముఖ్యంగా 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో అందుబాటులో ఉండడం వల్ల క్రమశిక్షణతో కూడిన పొదుపునకు మరోపేరుగా ఉంటుంది. ఐదు సంవత్సరాల తర్వాత చేసే పాక్షిక ఉపసంహరణలపై ఎలాంటి జరిమానాలు ఉండవు. అంతేకాకుండా పెట్టుబడులు సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలకు అర్హత ఉంటుంది.

1 / 5

సుకన్య సమృద్ధి యోజన కుమార్తె భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడి పెట్టే వారి మొదటి ఎంపికగా ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన పథకంలో ప్రస్తుతం 7.6% అత్యధిక వడ్డీ రేటును అందిస్తూ ఇతర చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ పథకంలో పెట్టుబడికి తల్లిదండ్రులు తమ కుమార్తెలకు 10 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు ఖాతా తెరవాల్సి ఉంటుంది. అలాగే ఈ పథకంలో కూడా సెక్షన్ 80సీ కింద డిపాజిట్లు, ఉపసంహరణలపై పన్ను రహిత ప్రయోజనాలను అందిస్తాయి.

సుకన్య సమృద్ధి యోజన కుమార్తె భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడి పెట్టే వారి మొదటి ఎంపికగా ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన పథకంలో ప్రస్తుతం 7.6% అత్యధిక వడ్డీ రేటును అందిస్తూ ఇతర చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ పథకంలో పెట్టుబడికి తల్లిదండ్రులు తమ కుమార్తెలకు 10 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు ఖాతా తెరవాల్సి ఉంటుంది. అలాగే ఈ పథకంలో కూడా సెక్షన్ 80సీ కింద డిపాజిట్లు, ఉపసంహరణలపై పన్ను రహిత ప్రయోజనాలను అందిస్తాయి.

2 / 5

సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ 60 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సంవత్సరానికి 8.2 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటును అందిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా త్రైమాసిక వడ్డీ చెల్లింపులను పొందవచ్చు. ఈ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్కీమ్ ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో వస్తుంది. అలాగే మూడు సంవత్సరాల ఐచ్ఛిక పొడిగింపుతో సెక్షన్ 80 సీ కింద పన్ను ప్రయోజనాలు కూడా పొందవచ్చు.

సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ 60 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సంవత్సరానికి 8.2 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటును అందిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా త్రైమాసిక వడ్డీ చెల్లింపులను పొందవచ్చు. ఈ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్కీమ్ ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధితో వస్తుంది. అలాగే మూడు సంవత్సరాల ఐచ్ఛిక పొడిగింపుతో సెక్షన్ 80 సీ కింద పన్ను ప్రయోజనాలు కూడా పొందవచ్చు.

3 / 5

కిసాన్ వికాస్ పత్ర పథకంలో స్థిరమైన రాబడితో మీ పెట్టుబడిని రెట్టింపు చేసుకునే అవకాశం ఉంటుంది. 10 సంవత్సరాలలోపు పెట్టుబడిదారులకు వారి పెట్టుబడిపై 100 శాతం రాబడిని అందిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర హామీతో కూడిన రాబడిని కోరుకునే సంప్రదాయవాద పెట్టుబడిదారులకు మంచి ఎంపికగా ఉంటుంది. ఈ పథకంలో ప్రస్తుతం 7.5 శాతం వడ్డీ రేటుతో వస్తుంది. అలాగే ఈ పథకం 2.5 సంవత్సరాల ప్రారంభ లాక్-ఇన్ వ్యవధి తర్వాత ఉపసంహరణ చేసుకునే సదుపాయం కూడా ఉంటుంది.

కిసాన్ వికాస్ పత్ర పథకంలో స్థిరమైన రాబడితో మీ పెట్టుబడిని రెట్టింపు చేసుకునే అవకాశం ఉంటుంది. 10 సంవత్సరాలలోపు పెట్టుబడిదారులకు వారి పెట్టుబడిపై 100 శాతం రాబడిని అందిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర హామీతో కూడిన రాబడిని కోరుకునే సంప్రదాయవాద పెట్టుబడిదారులకు మంచి ఎంపికగా ఉంటుంది. ఈ పథకంలో ప్రస్తుతం 7.5 శాతం వడ్డీ రేటుతో వస్తుంది. అలాగే ఈ పథకం 2.5 సంవత్సరాల ప్రారంభ లాక్-ఇన్ వ్యవధి తర్వాత ఉపసంహరణ చేసుకునే సదుపాయం కూడా ఉంటుంది.

4 / 5

అటల్ పెన్షన్ యోజన పథకం అవ్యవస్థీకృత రంగాలలో పనిచేస్తున్న వారి భవిష్యత్తును కూడా భద్రపరచడంతో పాటు జీవితాంతం ఆదాయాన్ని అందించడానికి రూపొందించారు. ఈ పథకంలో నామమాత్రపు మొత్తాన్ని పెట్టుబడి పెడితే పదవీ విరమణ తర్వాత హామీతో కూడిన కనీస నెలవారీ పెన్షన్ అందిస్తారు. ముఖ్యంగా ఖాతాదారులకు అరవై ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత 1,000 నుంచి 5,000 వరకు పింఛన్ పొందేలా ఈ పథకాన్ని రూపొందించారు.

అటల్ పెన్షన్ యోజన పథకం అవ్యవస్థీకృత రంగాలలో పనిచేస్తున్న వారి భవిష్యత్తును కూడా భద్రపరచడంతో పాటు జీవితాంతం ఆదాయాన్ని అందించడానికి రూపొందించారు. ఈ పథకంలో నామమాత్రపు మొత్తాన్ని పెట్టుబడి పెడితే పదవీ విరమణ తర్వాత హామీతో కూడిన కనీస నెలవారీ పెన్షన్ అందిస్తారు. ముఖ్యంగా ఖాతాదారులకు అరవై ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత 1,000 నుంచి 5,000 వరకు పింఛన్ పొందేలా ఈ పథకాన్ని రూపొందించారు.

బడ్జెట్ ఫోన్స్‌కు పెరుగుతున్న క్రేజ్.. టాప్-5 ఫోన్స్ ఇవే..!

భారతదేశంలోని యువత ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్స్‌ను అధికంగా వినియోగిస్తున్నారు. అయితే దేశంలో ఎక్కువ మంది ప్రజలు మధ్యతరగతికి చెందిన వారు కావడంతో బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్‌ఫోన్స్ కొనుగోలుకు ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్‌ఫోన్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.10 వేల తక్కువ ధరలో అందుబాటులో ఉన్న టాప్ స్మార్ట్ ఫోన్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మోటరోలా జీ05 స్మార్ట్ ఫోన్ కేవలం రూ.6,990కు అందుబాటులో ఉంది. మీడియాటెక్ హీలియో జీ81 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ గొరిల్లా గ్లాస్-2 ప్రొటెక్టెడ్ 6.67 అంగుళాల హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేతో వస్తుంది. ఈ ఫోన్ 50 ఎంపీ ప్రైమరీ కెమెరాతో ఆకట్టుకుంటుంది. ఐపీ 54 వాటర్-రెసిస్టెంట్ రేటింగ్‌తో పాటు 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ, 18 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ ఈ ఫోన్ ప్రత్యేకతలు.

1 / 5

మోటరోలా జీ35 5జీ స్మార్ట్ ఫోన్ టాప్ బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్‌గా ఉంది. రూ.9999కే అందుబాటులో ఉండే ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.72 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేతో వస్తుంది. అలాగే యూనిసాక్ టీ760 ప్రాసెసర్‌తో పని చేసే ఈ ఫోన్‌లో 50 ఎంపీ డ్యూయల్ కెమెరా, 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఈ ఫోన్‌లో 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండడంతో పనితీరు బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు.

మోటరోలా జీ05 స్మార్ట్ ఫోన్ కేవలం రూ.6,990కు అందుబాటులో ఉంది. మీడియాటెక్ హీలియో జీ81 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ గొరిల్లా గ్లాస్-2 ప్రొటెక్టెడ్ 6.67 అంగుళాల హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేతో వస్తుంది. ఈ ఫోన్ 50 ఎంపీ ప్రైమరీ కెమెరాతో ఆకట్టుకుంటుంది. ఐపీ 54 వాటర్-రెసిస్టెంట్ రేటింగ్‌తో పాటు 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ, 18 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ ఈ ఫోన్ ప్రత్యేకతలు.

మోటరోలా జీ35 5జీ స్మార్ట్ ఫోన్ టాప్ బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్‌గా ఉంది. రూ.9999కే అందుబాటులో ఉండే ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.72 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేతో వస్తుంది. అలాగే యూనిసాక్ టీ760 ప్రాసెసర్‌తో పని చేసే ఈ ఫోన్‌లో 50 ఎంపీ డ్యూయల్ కెమెరా, 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఈ ఫోన్‌లో 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండడంతో పనితీరు బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు.

2 / 5

రియల్‌మీ సీ61 స్మార్ట్‌ఫోన్ రూ.10 వేలలోపు ధరలో దొరికే బెస్ట్ బడ్జెట్ స్మార్ట్ ఫోన్. ఇది అధిక-రిఫ్రెష్-రేట్ డిస్‌ప్లేతో పాటు రోజంతా ఉపయోగించడానికి అతిపెద్ద బ్యాటరీతో వచ్చే సొగసైన స్మార్ట్‌ఫోన్. ఈ ఫోన్‌లో రియల్‌మీ యూఐ ద్వారా పని చేస్తుంది. సాధారణ గేమింగ్‌తో పాటు రోజువారీ పనులకు ఈ స్మార్ట్‌ఫోన్ చాలా బాగా ఉపయోగపడుతుంది.

రియల్‌మీ సీ61 స్మార్ట్‌ఫోన్ రూ.10 వేలలోపు ధరలో దొరికే బెస్ట్ బడ్జెట్ స్మార్ట్ ఫోన్. ఇది అధిక-రిఫ్రెష్-రేట్ డిస్‌ప్లేతో పాటు రోజంతా ఉపయోగించడానికి అతిపెద్ద బ్యాటరీతో వచ్చే సొగసైన స్మార్ట్‌ఫోన్. ఈ ఫోన్‌లో రియల్‌మీ యూఐ ద్వారా పని చేస్తుంది. సాధారణ గేమింగ్‌తో పాటు రోజువారీ పనులకు ఈ స్మార్ట్‌ఫోన్ చాలా బాగా ఉపయోగపడుతుంది.

3 / 5

రెడ్‌మి ఏ4 5జీ ఫోన్ రూ.8499 ధరకే అందుబాటులో ఉంది. తక్కువ ధరలో అందుబాటులో ఉండే 5జీ ఫోన్‌గా ఈ ఫోన్ రికార్డు చేజిక్కించుకుంది. మీడియాటెక్ చిప్‌సెట్‌తో వచ్చే ఈ ఫోన్‌లో 50 ఎంపీ ప్రధాన కెమెరాతో భారీ బ్యాటరీ ఉంటుంది. అందువల్ల రోజువారీ పనితీరులో మెరుగ్గా ఉంటుంది.

రెడ్‌మి ఏ4 5జీ ఫోన్ రూ.8499 ధరకే అందుబాటులో ఉంది. తక్కువ ధరలో అందుబాటులో ఉండే 5జీ ఫోన్‌గా ఈ ఫోన్ రికార్డు చేజిక్కించుకుంది. మీడియాటెక్ చిప్‌సెట్‌తో వచ్చే ఈ ఫోన్‌లో 50 ఎంపీ ప్రధాన కెమెరాతో భారీ బ్యాటరీ ఉంటుంది. అందువల్ల రోజువారీ పనితీరులో మెరుగ్గా ఉంటుంది.

4 / 5దా

సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్06 5జీ స్మార్ట్ ఫోన్ సామ్‌సంగ్ ఫోన్ లవర్స్‌కు బడ్జెట్‌లో అందుబాటులో ఉండే సూపర్ స్మార్ట్ ఫోన్. రూ.9,199 ధరలో అందుబాటులో ఉండే ఈ ఫోన్‌లో పెద్ద డిస్‌ప్లే, లాంగ్ లాస్టింగ్ బ్యాటరీ లైఫ్, సాధారణ ఫోటోగ్రఫీ అవసరాలకు సరిపోయే కెమెరాలతో ఆకర్షిస్తుంది. అధునాత ఫీచర్లతో అందుబాటులో ఉండే ఈ ఫోన్‌లో సాఫ్ట్‌వేర్ ఆప్టిమైజేషన్ ప్రత్యేకతగా నిలుస్తుంది.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్06 5జీ స్మార్ట్ ఫోన్ సామ్‌సంగ్ ఫోన్ లవర్స్‌కు బడ్జెట్‌లో అందుబాటులో ఉండే సూపర్ స్మార్ట్ ఫోన్. రూ.9,199 ధరలో అందుబాటులో ఉండే ఈ ఫోన్‌లో పెద్ద డిస్‌ప్లే, లాంగ్ లాస్టింగ్ బ్యాటరీ లైఫ్, సాధారణ ఫోటోగ్రఫీ అవసరాలకు సరిపోయే కెమెరాలతో ఆకర్షిస్తుంది. అధునాత ఫీచర్లతో అందుబాటులో ఉండే ఈ ఫోన్‌లో సాఫ్ట్‌వేర్ ఆప్టిమైజేషన్ ప్రత్యేకతగా నిలుస్తుంది.

చిన్న షేర్లు.. పెద్ద లాభాలు.. 2024-25లో రిటైల్ ఇన్వెస్టర్లకు జోష్

8 శాతం ఎగిసిన బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ

6 శాతం పుంజుకున్న మిడ్‌క్యాప్ ఇండెక్స్

5 శాతం వృద్ధితో సరిపెట్టుకున్న సెన్సెక్స్

సోమవారం (మార్చి 31)తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో మదుపరులకు చిన్న షేర్లు పెద్ద లాభాలనే పంచిపెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు పరుగులు పెట్టాయి మరి. రిటైల్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టుబడులకు దిగడంతో చిన్న, మధ్యశ్రేణి స్టాక్స్ విలువ అమాంతం పెరిగిపోయింది. ఈ క్రమంలోనే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 3,471.79 పాయింట్లు లేదా 8 శాతం పుంజుకున్నది. మిడ్‌క్యాప్ సూచీ సైతం 2,209 పాయింట్లు లేదా 5.61 శాతం ఎగిసింది. ఇదే సమయంలో బీఎస్ఈ లార్జ్‌క్యాప్ సూచీ సెన్సెక్స్ మాత్రం 5.10 శాతం మేరకే పెరిగింది. గడిచిన ఏడాది కాలంలో 3,763.57 పాయింట్లు అందిపుచ్చుకున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

ఆఖర్లో ఉత్సాహంగా..

మార్చి నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. అంతకుముందు వరుసగా 5 నెలల (అక్టోబర్-ఫిబ్రవరి)పాటు సూచీలు పతనమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మార్చి నెల ఇన్వెస్టర్లు సెల్లింగ్ ప్రెషర్ నుంచి బయ్యింగ్ మోడ్‌లోకి రావడం మార్కెట్ సెంటిమెంట్‌ను ఎంతగానో పెంచిందని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ ఒక్క నెలలోనే సెన్సెక్స్ 4,216.82 పాయింట్లు లేదా 5.76 శాతం పెరగడం గమనార్హం. అలాగే స్మాల్‌క్యాప్ 3,555.23 పాయింట్లు లేదా 8.25 శాతం, మిడ్‌క్యాప్ 2,939.10 పాయింట్లు లేదా 7.61 శాతం ఎగబాకాయి. ఫలితంగా అప్పటిదాకా వాటిల్లిన నష్టాలు కనుమరుగైపోయాయి. నిజానికి విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతున్నా.. దేశీయ సంస్థాగత మదుపరుల (డీఐఐ)తోపాటు, రిటైల్ ఇన్వెస్టర్లు అండగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈక్విటీలు ఆకర్షణీయ ప్రదర్శననే కనబర్చగలిగాయి. అయితే మార్చి ద్వితీయార్ధంలో ఎఫ్ఐఐలు కూడా తిరిగి పెట్టుబడులపట్ల ఆసక్తి కనబర్చడం, ఈక్విటీల్లోకి నిధుల వరదను పారించడం కూడా కలిసొచ్చిందని నిపుణులు మార్కెట్ సరళిని విశ్లేషిస్తున్నారు.

ఆల్‌టైమ్ హైలో..

2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఎస్ఈ లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలన్నీ ఆల్‌టైమ్ హై రికార్డులను నమోదు చేశాయి. లార్జ్‌క్యాప్ ఇండెక్స్ సెన్సెక్స్ నిరుడు సెప్టెంబర్ 27న మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 85, 978.25 పాయింట్లను తాకింది. ఇక సెప్టెంబర్ 24న మిడ్‌క్యాప్ సూచీ 49,701. 15 పాయింట్ల గరిష్ఠాన్ని అందుకున్నది. డిసెంబర్ 12న స్మాల్‌క్యాప్ సూచీ 57,827.69 పాయింట్లను చేరింది. ఇక బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో గత ఏడాది సెప్టెంబర్‌లోనే రూ.478 లక్షల కోట్లకు వెళ్లింది. అయితే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రావడం, పరస్పర సుంకాల హెచ్చరికలు చేయడం.. భారత్‌సహా ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది. దీంతో తర్వాతి రోజుల్లో పరుగులకు బ్రేక్ పడ్డెట్టైంది. కాగా, 2023-24లో బీఎస్ఈ సెన్సెక్స్ 14,659. 83 పాయింట్లు లేదా 24.85 శాతం, మిడ్‌క్యాప్ 15,013.95 పాయింట్లు లేదా 62.38 శాతం, స్మాల్‌క్యాప్ 16,068.99 పాయింట్లు లేదా 59.60 శాతం పెరిగాయి.

ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి కొత్త రూల్స్.. క్రెడిట్ కార్డుల నుంచి ఇన్‌కం ట్యాక్స్ వరకు మారేవి ఇవే..!

మార్చి నెల నేటితో ముగియనున్నది. రేపటి నుంచి ఏప్రిల్ మాసం మొదలవనున్నాయి. ప్రతి నెలా కొత్తగా రూల్స్ అమలులోకి వస్తుంటాయి. ఈ ఏప్రిల్ ఒకటి నుంచి సైతం బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్, యూపీఐ రూల్స్, గ్యాస్ ధరల్లో మార్పులు సహా కొన్ని నిబంధనలు మారబోతున్నాయి. దాంతో జనాల జేబుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఏప్రిల్ ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఒకసారి తెలుసుకుందాం రండి..!

కొత్త ఆదాయపు పన్ను నియమాలలో మార్పులు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2025 ప్రసంగంలో కొత్త పన్ను స్లాబ్‌లు, రేటు మార్పులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సవరించిన ఆదాయపు పన్ను నియమాలు ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. కొత్త ఆదాయపు పన్ను నియమాల ప్రకారం.. సంవత్సరానికి రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. జీతం పొందే వ్యక్తులు రూ.75వేల ప్రామాణిక మినహాయింపు ప్రయోజనాన్ని పొందుతారు. దాంతో రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు.

యూపీఐ రూల్స్ సైతం..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ భద్రతను పెంచడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. చాలాకాలంగా పని చేయని బ్యాంకుల యూపీఐ లావాదేవీలను మూసివేయనున్నారు. యూపీఐకి లింక్ చేయబడిన డియాక్టివేట్ అయిన వాటిని దశలవారీగా తొలగించేందుకు ఎన్‌పీసీఐ బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లకు ఆదేశించింది. యూపీఐకి లింక్ చేసిన మొబైల్ నంబర్ చాలాకాలంగా ఉపయోగించకపోయినట్లయితే ఏప్రిల్ నుంచి నిలిచిపోయే అవకాశం ఉంటుంది.

క్రెడిట్ కార్డు రూల్స్‌లోనూ మార్పులు..

ఏప్రిల్ నుంచి క్రెడిట్ కార్డులకు సంబంధించి రూల్స్ సైతం మారనున్నాయి. పలు బ్యాంకులు ఆయా కార్డుల రివార్డ్ పాయింట్లలో కోత విధించిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ సింప్లిక్లిక్, ఎయిర్ ఇండియా ఎస్‌బీఐ ప్లాటినం కార్డ్ రివార్డు పాయింట్ల రూల్స్ మారాయి. ఎయిర్ ఇండియాతో ఎయిర్‌లైన్ విలీనం తర్వాత యాక్సిస్ బ్యాంక్, విస్తారా క్రెడిట్ కార్డ్ ప్రయోజనాలను సవరిస్తున్నది. ఇవి కొత్త ఆర్థిక సంవత్సరంలో అమల్లోకి వస్తాయి.

ఏకీకృత పెన్షన్ పథకం

ఆగస్టు 2024లో ప్రభుత్వం ప్రారంభించిన ఏకీకృత పెన్షన్ పథకం పాత పెన్షన్ పథకాన్ని భర్తీ చేస్తుంది. ఇది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుంది. కొత్త పెన్షన్ పథకానికి సంబంధించిన రూల్స్ మార్పు దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రభావితం చేయనున్నది. దీని కింద కనీసం 25 సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగులు గత 12 నెలల సగటు ప్రైమరీ సాలరీలో 50 శాతానికి సమానమైన పెన్షన్ పొందుతారు.

జీఎస్టీ రూల్స్.. మల్టీ ఫాక్టర్ అథెంటికేషన్

ఏప్రిల్ ఒకటి నుంచి జీఎస్టీ రూల్స్ సైతం మారనున్నాయి. పన్ను చెల్లింపుదారుల కోసం సేవల పన్ను పోర్టల్‌లో ఇప్పుడు మల్టీ-ఫాక్టర్ అథెంటికేషన్ ఉంటుంది. ఇది పన్ను చెల్లింపుదారుల భద్రతను మెరుగుపరిచేందుకు ఎంఎఫ్ఏని తీసుకువచ్చింది. 180 రోజుల కంటే ఎక్కువ పాతది కాని ఆధార్ పత్రాలకు మాత్రమే ఈ-వేబిల్లులు రూపొందిస్తారు. దాంతో పాటు, వస్తువులు, సేవల పన్ను నెట్‌వర్క్ వ్యాపారాల కోసం ఈ-ఇన్‌వాయిసింగ్ ప్రక్రియలోనూ మార్పులు చేస్తున్నది. ఏప్రిల్ 1 నుండి రూ.10 కోట్ల కంటే ఎక్కువ.. రూ.100 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారాలు ఇన్‌వాయిస్ జారీ చేసిన తేదీ నుంచి 30 రోజుల్లోపు ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ఈ-ఇన్‌వాయిస్‌లను అప్‌లోడ్ చేయాలి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.100 కోట్లు.. అంతకంటే ఎక్కువ ఉన్న వ్యాపారాలకు మాత్రమే వర్తిస్తుంది.

బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్..

బ్యాంకులు సైతం మినిమం బ్యాలెన్స్ రూల్‌ని మారుస్తున్నాయి. వాస్తవానికి ఖాతా ఉన్న ప్రాంతాన్ని బట్టి కనీస బ్యాలెన్స్‌ని అమలు చేస్తున్నాయి. ప్రాంతాల్లో అధికంగా బ్యాలెన్స్ కాగా.. సెమీ-అర్బన్ ఈ ప్రాంతాలలో మితమైన కనీస బ్యాలెన్స్ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ కనీస బ్యాలెన్స్ ఉండాలనే నిబంధనలు అమలు కానున్నాయి. కనీస బ్యాలెన్స్ ఖాతాలో ఉంచకపోతే.. జరిమానా చెల్లించే అవకాశం రానున్నది. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్‌తో పాటు పలు బ్యాంకులు ఏప్రిల్ ఒకటి నుంచి కనీస బ్యాలెన్స్ రూల్స్‌లో మార్పులు చేయనున్నాయి.

గ్యాస్ ధరలు..

ప్రతి నెలా చమురు కంపెనీలు గ్యాస్ ధరలను సవరిస్తుంటాయి. ఈ సారి కూడా ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నది. డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. మార్చిలోనూ పెట్రోలియం కంపెనీలు ధరలను సవరించిన విషయం తెలిసిందే. దాంతో కమర్షియల్ సిలిండర్ ధర స్వల్పంగా పెరిగింది. సిలిండర్‌కు రూ.6 పెరిగింది. ఫిబ్రవరిలోనూ కంపెనీలు రూ.7 వరకు పెంచాయి.

గోల్డ్ నిఫ్టీ50.. దీర్ఘకాల పెట్టుబడికి ఏది ఉత్తమం?

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇటీవలి ర్యాలీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీలకు గొప్ప లాభాలనే అందించింది. ఒక్క వారంలోనే సుమారుగా సెన్సెక్స్ 4.35 శాతం, నిఫ్టీ 4.45 శాతం చొప్పున ఎగిశాయి మరి. అయితే ఇన్వెస్టర్స్ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండికి ప్రత్యామ్నాయంగా స్టాక్ మార్కెట్ పెట్టుబడులను ఎంచుకోవడానికి లేదా పెంచుకోవడానికి ఇది చాలదు. ఎందుకంటే ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా అంటే జనవరి-మార్చిలో అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ రెండూ ఇంచుమించుగా 1 శాతం, 0.60 శాతం చొప్పున పడిపోయాయి. ఇదే సమయంలో బంగారం, వెండి ధరలు దాదాపు 17 శాతం, 15 శాతం మేర పెరిగాయి. ఇంకా లోతుగా చెప్పాలంటే జనవరి 1న సెన్సెక్స్ 78,139.01 పాయింట్ల వద్ద మొదలైంది. ఇప్పుడిది 77,414.92 పాయింట్ల వద్ద ఉన్నది. అలాగే నిఫ్టీ 23,644.80 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రస్తుతం 23,519.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఫలితంగా సెన్సెక్స్ 724.09 పాయింట్లు, నిఫ్టీ 125.45 పాయింట్లు కోల్పోయినైట్టైంది. కానీ బంగారం ధర రూ.78,950 నుంచి రూ.92,150కి ఎగబాకింది. వెండి ధర రూ.89,700 నుంచి రూ.1,03,000లకు చేరింది. దీంతో గోల్డ్, సిల్వర్ రేట్లు గడిచిన 3 నెలల్లో రూ.13,200, రూ.13,300 చొప్పున ఎగిసినైట్టైంది.

ఇదీ సంగతి..

పైన చెప్పుకున్న లెక్కలన్నీ స్వల్పకాలిక పెట్టుబడి ఆధారిత గణాంకాలే. కానీ మనం ఇక్కడ చెప్పుకోవాల్సింది దీర్ఘకాలిక పెట్టుబడికి ఏది ఉత్తమం? అన్నదే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపు హెచ్చరికలు.. భారత్‌సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చాయి. దీంతో మెజారిటీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల రక్షణార్థం బంగారం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ

పరిణామాలు స్టాక్ మార్కెట్ సూచీలను దిగువకు, గోల్డ్, సిల్వర్ సూచీలను ఎగువకు పంపాయి. ఇక భారత్ విషయానికొస్తే.. బంగారాన్ని సురక్షిత మదుపు సాధనంగా భావిస్తుంటే, బ్రాడర్ ఈక్విటీ మార్కెట్‌కు, దేశ ఆర్థిక ప్రగతికి నిఫ్టీనే ప్రాతిపదికగా తీసుకుంటారు. కాబట్టి మదుపరుల పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ అనేవి ఇక్కడ కీలకం అని గుర్తుంచుకోవాలి. వాటి ప్రకారం..

దీర్ఘకాల రాబడులు

గడిచిన రెండు దశాబ్దాల్లో దేశీయంగా మదుపరులకు బంగారంపై పెట్టుబడులు 8-10 శాతం మేర చక్ర వార్షిక వృద్ధిరేటును అందించాయి. అనిశ్చిత పరిస్థితుల్లోనూ పసిడిపై మదుపు ఆకర్షణీయ ప్రదర్శననే ఇచ్చింది. అయితే దీర్ఘకాలంలో నిఫ్టీలో పెట్టుబడులు 12-15 శాతం వరకు చక్ర వార్షిక వృద్ధిరేటును చూపాయి. దీంతో వృద్ధికే మీ ప్రాధాన్యత అయితే నిఫ్టీ పెట్టుబడులే లాభదాయకం.

ద్రవ్యోల్బణం సవాళ్లు

ద్రవ్యోల్బణాన్ని అధిగమించాలంటే బంగారం చక్కని సాధనం. కరెన్సీ విలువ తగ్గితే ఇది పెరుగుతుంది. ఇక స్టాక్ మార్కెట్లు సైతం ద్రవ్యోల్బణాన్ని మించి పరుగులు పెడుతున్నాయి. కంపెనీల లాభాలు, ఆదాయం గణనీయంగా పెరుగుతుండటంతో నిఫ్టీదే పైచేయి.

ఒడిదుడుకులు

పుత్తడి ధరల్లో ఒడిదుడుకులు తక్కువే. ముఖ్యంగా ఆర్థిక సంక్షోభాల ప్రభావం పెద్దగా ఉండదు. స్టాక్ మార్కెట్లపై ప్రతీ చిన్నదాని ప్రభావం కనిపిస్తుంది. అయినా త్వరగా కోలుకుంటాయి. స్థిరత్వాన్ని కోరుకునే మదుపరులకు బంగారమే ఉత్తమం. అయితే ఒడిదుడుకులను తట్టుకుని, ఓపిగ్గా ఎదురుచూస్తే నిఫ్టీ లాభం.

ద్రవ్య లభ్యత

భౌతిక బంగారాన్ని నగదుగా మార్చుకోవడం కొంత ఇబ్బంది. నాణ్యత, తయారీ ఇతరత్రా ఖర్చులు ఎదురవుతాయి. డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్‌లకు ఈ సమస్య ఉండదు. స్టాక్ మార్కెట్లలో షేర్ల క్రయవిక్రయాలు సులభం. నగదు లభ్యత వేగంగానే ఉంటుంది. కాబట్టి పసిడి కంటే నిఫ్టీ ఇన్వెస్ట్‌మెంట్స్‌నే త్వరగా క్యాష్ చేసుకోవచ్చు.

పోర్ట్‌ఫోలియోజి

బంగారం ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలో రిస్క్‌ను తగ్గిస్తుంది. కానీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో ఉంటాయి. అయితే దీర్ఘకాల పెట్టుబడులకు ఈక్విటీలే సరైనవని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ మాట.

చివరగా..

మార్కెట్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులనుబట్టి తమ పోర్ట్‌ఫోలియోల్లో స్థిరత్వాన్ని కోరుకునే భారతీయ మదుపరులకు బంగారంపై పెట్టుబడులే ఉత్తమం. అయితే పోర్ట్‌ఫోలియోల్లో వేగవంతమైన వృద్ధిని కోరుకునే ఇన్వెస్టర్లకు ఈక్విటీలే నయం. అయితే నిపుణుల సలహాతో ముందుకెళ్తే మరింత లాభదాయకం.

తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
బిజినెస్

కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు.. 1300 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..

కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజునే దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా సుంకాల ఆందోళనలతో సెంటిమెంట్ దిబ్బతిన్నది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మార్కెట్లు పతనమవుతున్నాయి. ఈద్ సందర్భంగా సోమవారం మార్కెట్లు పని చేయని విషయం తెలిసిందే. మంగళవారం మార్కెట్లు నష్టాలతోనే మొదలయ్యాయి. ప్రారంభంలోనే సెన్సెక్స్ 639.13 పాయింట్లు తగ్గి.. 76,775.79 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సైతం 180.25 పాయింట్లు తగ్గి 23,339.10 పాయింట్లకు చేరింది. ప్రస్తుతం సెన్సెక్స్ 1265.12 పాయింట్లు తగ్గి.. 76149.80 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. ఇక నిఫ్టీ 322.65 పాయింట్లు తగ్గి.. 23,196.70 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతికార టారిఫ్‌లపై బుధవారం తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అదే సమయంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్ల అమ్మకాలతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. ఇక చమురు ధర పెరగడం కూడా ఓ కారణం. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.51 శాతం పెరిగి 74.74 డాలర్లకు చేరుకుంది. భారత్ చమురు దిగుమతులపై ఆధారపడుతుండడగా.. చమురు ధరల పెరుగుదల మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దానికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. శుక్రవారం రూ.4352.82 కోట్ల విలువ షేర్లను విక్రయించారు. ఇక ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో ఆర్థిక మాంద్యం ప్రభావం పడే అవకాశం ఉందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం మార్కెట్‌లో బజాజ్ ఫైనాన్స్ సర్వీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందాల్కో, హెచ్‌సీఎల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్ నష్టాల్లో కొనసాగుతుండగా.. ఇండస్ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఆటో, ఓఎన్‌జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో కొనసాగుతున్నాయి.

వొడాఫోన్ ఐడియాలో భారీగా పెరగనున్న కేంద్రం వాటా..!

దేశానికి చెందిన ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా లో వాటా పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనున్నది. స్పెక్ట్రమ్ వేలం బకాయిలకు బదులుగా వొడాఫోన్ ఐడియాలో వాటా తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందని.. రూ..36,950 కోట్ల విలువైన షేర్లను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని ఆదివారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. అప్పుల్లో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాలో 22.6 శాతం వాటాతో కేంద్రం అతిపెద్ద వాటాదారుగా ఉన్నది. కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని నిర్ణయించింది. ఈక్విటీ షేర్లుగా మార్చాల్సిన మొత్తం రూ.36,950 కోట్లు అని ఫైలింగ్‌లో పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ఆర్డర్ జారీ చేసిన తర్వాత 30 రోజుల్లోపు రూ.10 ముఖ విలువ కలిగిన రూ.3,695 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ఇష్యూ ధరకు జారీ చేయాలని వోడాఫోన్ ఐడియా (%ఎ×ూ%) ఆదేశించినట్లు తెలిపింది. ఈక్విటీ షేర్లజారీ తర్వాత కంపెనీలో కేంద్ర ప్రభుత్వం వాటా ప్రస్తుతం ఉన్న 22.60 శాతం నుంచి 48.99శాతానికి పెరుగనున్నది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

మరో ఏడాదిన్నరలో రూ.1,00,000 దాటనున్న తులం బంగారం ధర..!

బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు అనేది తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర

కాలంలో ఔన్స్ (28.3 గ్రాముల) బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని భోఫా గ్లోబల్ రిసెర్చ్ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం (10 గ్రాముల) బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని భోఫా గ్లోబల్ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టుబడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గుచూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

ఆరోగ్య బీమా.. ఓ స్మార్ట్ పెట్టుబడి

నేడు వైద్య ఖర్చులు ఏ స్థాయిలో పెరిగిపోయాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా తప్పనిసరి అంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం.. మీ కుటుంబ భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టినట్టే. ఇక గతంతో పోల్చితే ప్రస్తుతం అందుబాటులో ఉంటున్న ఆరోగ్య బీమా పాలసీలు.. కేవలం దవాఖానల్లో చేరికలకేగాక, ఓపీడీ సంప్రదింపులు, టెలీ మెడిసిన్, ముందస్తు వైద్య పరీక్షలు, ప్రసూతి, మానసిక, రిహాబిలిటేషన్, ఇతర ఆరోగ్య సంరక్షణ సేవల్నీ అందిస్తుండటం విశేషం. నిజానికి మారిన జీవనశైలితో ఇప్పుడు చాలామంది వయసుతో సంబంధం లేకుండా షుగర్, బీపీ సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. గుండె-కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదాలబారిన కూడా పడుతున్నారు. దీంతో ఇలాంటివారికి ఆరోగ్య బీమా, ప్రధానంగా క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్లుండే పాలసీల అవసరం చాలా ఉంటున్నది. ఇలాంటి కవరేజీలను ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌సహా అనేక సంస్థలు ప్రభావవంతంగా అందిస్తున్నాయి. పైగా ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా కోసం చెల్లించే ప్రీమియంలపై పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు. 60 ఏండ్లలోపువారికి ఏటా రూ.25,000దాకా, ఆపై వయసున్న సీనియర్ సిటిజన్లకు రూ.50,000 వరకు పన్ను మినహాయింపులను పొందవచ్చని నిపుణులు చెప్తున్నారు. కాబట్టి ఈ ఉగాదితో మొదలైన కొత్త ఏడాదిలో ఆరోగ్య బీమా ఆవశ్యకతను గుర్తించి ఓ సానుకూల నిర్ణయం తీసుకోండి. ఒకవేళ ఇప్పటికే ఆరోగ్య బీమా ఉన్నట్టైతే.. సమగ్ర కవరేజీలుండే, ఇంటిల్లిపాదికి అవసరమయ్యే మరింత మెరుగైన బీమాను కొనడం ఉత్తమం.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 8330911110 , 8330922220 , E-mail : akshratimes@gmail.com